# MoU signed between VPA and Andhra Pradesh Greening and Beautification Corporation in Visakhapatnam in the presence of VPA Chairperson



విశాలాంధ్ర

## విశాఖపట్నం పోర్టు అథారిటీ , ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మధ్య ఎంఓయు



**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** విశాఖపట్నం పోర్టు అథారిటీ, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీ ఫికేషన్ కార్పొరేషన్ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం శుక్రవారం జరిగింది. పోర్టు చైర్ పర్సన్ చాంబర్లో జరిగిన కార్యక్రమంలో పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఒప్పంద పత్రాల పైన సంతకాలు చేశారు. పోర్టు పరిసర ప్రాంతాలలో గాలి కాలుష్యాన్ని తగ్గించటం, కార్బన్ ఉద్గారాలను నిలువరించడం పరస్పర అంగీకార పత్రంలో ముఖ్య ఉద్దేశం. ఒప్పందంలో భాగంగా విశాఖపట్నం పోర్టు పరిసరాలలో గ్రీన్ బెల్ట్ ను అభివృద్ధి చేయడం, పోర్టుకు వెళ్లే ప్రధాన జంక్షన్ లలో రోడ్డు డివైడర్ల వద్ద పచ్చదనాన్ని పెంపొందించడం, పోర్టు కార్యాలయాలలో అవసరమైన మేరకు ల్యాండ్ స్కేపింగ్ చేయడం , పరిసరాలను పరిశు భ్రంగా ఉంచటం వంటి పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చేయవలసి ఉంటుంది.

## ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్‌తో విశాఖ పోర్టు అథారిటీ ఎంవోయూ



**విశాఖపట్నం, ప్రభన్యూస్:** విశాఖపట్నంపోర్టుఅథారిటీ, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం శుక్రవారం జరిగింది పోర్టు చైర్మన్ డాక్టర్‌ఎం.అంగముత్తు, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫి కేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఒప్పంద పత్రాల పైన సంతకాలు చేశారు. పోర్టు పరిసర ప్రాంతాలలో గాలి కాలుష్యాన్ని తగ్గించటం, కార్బన్ ఉద్గారాలను నిలువరిం చడం పరస్పర అంగీకార పత్రంలో ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ఒప్పందంలో భాగంగా విశాఖపట్నం పోర్టు పరిసరాలలో గ్రీన్ బెల్ట్ ను అభివృద్ధి చేయడం, పోర్టుకు వెళ్లే ప్రధాన జంక్షన్ లలో రోడ్డు డివైడర్ల వద్ద పచ్చదనాన్ని పెంపొందించడం, పోర్టు కార్యాలయాలలో అవసరమైన మేరకు ల్యాండ్ స్కేపింగ్ చేయడం , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం వంటి పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్

# పోర్టు పరిసరాల్లో కాలుష్యానికి చెక్

## పోర్టు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మధ్య ఎంవోయూ



ఒప్పంద పత్రాలు చూపుతున్న పోర్టు చైర్మన్, ఏపీజీఅండ్‌బీసీ ఎండీ

సాక్షి, విశాఖపట్నం: మహా విశాఖ నగర పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా విశాఖపట్నం పోర్టు అథారిటీ, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. పోర్టు చైర్మన్ డా.అంగముత్తు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ రాజశేఖర్‌రెడ్డి ఈ ఒప్పంద పత్రాలపై శనివారం సంతకాలు చేశారు. విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు పోర్టు పరిసర ప్రాంతాలలో గాలి కాలుష్యాన్ని తగ్గించటం, కార్బన్ ఉద్గారాలను నిలువరించడమే ఈ ఎంవోయూ ముఖ్య ఉద్దేశమని చైర్మన్ డా.అంగముత్తు తెలిపారు. ఒప్పందంలో భాగంగా విశాఖపట్నం పోర్టు పరిసరాలలో గ్రీన్ బెల్ట్‌ను అభివృద్ధి చేయడం, పోర్టుకు వెళ్లే ప్రధాన జంక్షన్లలో రోడ్డు డివైడర్ల వద్ద పచ్చదనాన్ని పెంపొందించడం, పోర్టు కార్యాలయాలలో అవసరమైన మేరకు ల్యాండ్ స్కేపింగ్ చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం తదితర పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చేస్తుందని ఎండీ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దూబే, చీఫ్ ఇంజినీర్ వేణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.